# మతోన్మాదుల కుట్రలను ఎండగడదాం





ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 15 ఏప్రిల్, 2025 | పేజీలు : 08


## నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించే లక్ష్యంగా

# మెగా జాబ్ మేళా

**జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి**

**జాబ్ మేళా విజయవంతానికి అధికారులుకృషి చేయాలి**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ**



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఈనెల 27న భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే మెగా జాబు మేళాను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే ప్రభుత్వం వేల ఉద్యోగ పోస్టులు భర్తీ చేసిన ఇంకా గ్రూప్ 1,2,3 గ్రూప్ ద్వారా అనేక మందికి ఉద్యోగాలు కల్పించిన నిరుద్యోగులు లక్షల సంఖ్యలో ఉన్నందున ప్రైవేటు ఉద్యోగాల భర్తీ కోసం రాష్ట్ర ప్రభుత్వం టాస్క్ సంస్థ ఆధ్వర్యంలో 700 కంపెనీలు జాబ్ మేళాలో వివిధ హోదాల్లో చదివిన వారికి ఉద్యోగాలు ఇప్పించాలని లక్ష్యంతో ఈ భూపాలపల్లి నియోజకవర్గంలో మెగా జాబ్ మేళ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళాకు రాష్ట్ర ఐటీ, ఇండస్ట్రియల్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరుకానున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ పోలీస్ వారి ఆధ్వర్యంలో గ్రామస్థాయి వరకు విస్తృతంగా అవగాహన కల్పించి అందరిని జాబ్ మేళాలో పాల్గొనే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ జాబ్ మేళాకు అధిక స్పందన ఉందని, సుమారు 8 నుండి పదివేల మంది నిరుద్యోగులు పాల్గొనే అవకాశం ఉందని, 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతి నిధులు సమన్వయంతో పనిచేసి ముఖ్యంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఎండ తీవ్రతలను దృష్టిలో ఉంచుకొని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మందులు, అంబులెన్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, అదే రోజు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం పులిహోర ప్యాకెట్లు అందజేసే విధంగా ఈ ఏర్పాటు చేస్తున్నామని అధిక సంఖ్యలో నిరుద్యోగ యువకులు జాబ్ మేళాలో పాల్గొని సద్వినియోగం చేసుకోని అనేకమంది ఉద్యోగాలు పొందాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చాడ రఘునాథరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్,అంబాల శ్రీనివాస్, దాట్ల శ్రీనివాస్ ముంజాల రవీందర్, తోట రంజిత్, మహేందర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అడవి సహజత్వాన్ని కాపాడుదాం

# పుడమి మనుగడను కొనసాగిద్దాం

**ఆపరేషన్ కగార్ నిలిపివేతకు విజ్ఞప్తి**




**ప్రజాపక్షం/గజ్వేల్:** మధ్యభారతంలో వేలాది కిలోమీటర్లు విస్తరించిన అడవుల్లో నిక్షిప్తమై ఉన్న విలువైన ఖనిజ సంపదను సామ్రాజ్యవాదుల, కార్పొరేట్ల పరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలని టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ నేతలు రామచంద్రం, రాజులు, రాజేశం, ఎల్లయ్య తదితరులు మాట్లాడుతూ, వేల సంవత్సరాలుగా అడవులను, దానిలోని విలువైన ఖనిజవనరులను కాపాడుతున్న ఆదివాసి ప్రజలపై నక్సలైట్ల ఏరివేత పేరిట, వారికి అండగా నిలుస్తున్నారన్న సాకుతో అకారణంగా నిర్మూలించడం దారుణమని విమర్శించారు. జీవజాతికి ప్రణాదారమైన పుడమి తల్లి అడవి సంపదను కాపాడుతున్న అమాయక ఆదివాసీలను అడవుల నుండి ఖాళీ చేయించడం ద్వారా మనమంతా భవిష్యత్తులో పరిహారం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అడవి తన సహజత్వాన్ని కోల్పోతుందని, వందల ఏండ్లుగా ఏర్పాటు చేసుకున్న ఆదివాసి అటవీ రక్షణ చట్టాలను పాలక పక్షాలు ఒక్కొక్కటిగా మినహాయిస్తూ, వక్ర భాష్యాలు చెప్పుతూ అడవులను ఖాళీ చేయించాలని కుట్రలో భాగంగానే ఆపరేషన్ కాగార్ లాంటి చర్యలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలు అడవులకు వాస్తవ హక్కుదారులైన ఆదివాసీలను పంపిస్తూ ఆదివాసేతర కార్పొరేట్ శక్తులకు ఆ ప్రాంతంలో స్థానం కల్పించాలన్న ప్రభుత్వాల కుటిల, కుతంత్ర చర్యల ఫలితంగా రానున్న రోజుల్లో అడవులు ఖాళీ కాబోతున్నాయనీ అన్నారు. ఫలితంగా కలిగే పర్యావరణ ముప్పుకు కారణం కావలసి వస్తుందని, కావున ప్రజాస్వామిక, మానవతావాదులుగా, ప్రకృతి ప్రేమికులుగా ఆదివాసులను, వారి రక్షణలో ఉన్న అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. అందులో భాగంగానే అమాయక ఆదివాసుల పట్ల మరణ మృదంగ శాసనంగా మారుతున్న ఆపరేషన్ కగారు నిలిపివేయడానికి ప్రభుత్వానికి సూచించాలని, దేశ అత్యున్నత న్యాయ వ్యవస్థ అయిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పోస్టు కార్డుల ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, న్యాయ కార్మిక, కర్షక తదితర వర్గాల ప్రజలు పోస్ట్ కార్డు ద్వారా ఆపరేషన్ కగార్ నిలిపివేతకై విజ్ఞప్తి చేయాలని వివరించారు.

## మహనీయుల అడుగుజాడల్లో నడుచుకోవాలి

* బెస్టు అవలెబుల్ స్కూల్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

- రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

వివరాలు మెయిన్‌లో...

## సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ

7లో

* అంబేద్కర్ ఓవర్సీస్ పథకానికి నిధుల విడుదల చేయాలి

-మాజీ మంత్రి హరీష్‌రావు

## కొత్త రేషన్ కార్డు దరఖాస్తుదారుల

# అందోళన

**తాతల రేషన్ కార్డులలో మనుమళ్ల పేర్లు**

**రేషన్ డీలర్ల వద్ద కొత్త పేర్లుతో జాబితా**



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** కొత్త రేషన్ కార్డుల జారీ మొదలు కాకముందే కొత్తగా కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో గందరగోళం నెలకొంది. పెళ్లి చేసుకొని వేరుగా ఉం టున్న వారి పిల్లల పేర్లు తల్లిదండ్రుల రేషన్ కార్డులలో రావడంతో అయోమయంలో ఉన్నారు. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు అందిస్తే అందులో తమతో పిల్లల పేర్లు ఉంటా యో లేదోనని అందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇంతకు ముందు రేషన్ కార్డులో పిల్లల పేర్లు లేకపోవడంతో ప్రజా పాలన, గ్రామ సభల ద్వారా దరఖాస్తులు చేసుకున్నారు. కొత్తగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకుంటే తల్లిదండ్రుల కుటుంబ సభ్యుల కార్డులో ఎలా వచ్చాయని రేషన్ డీలర్లను అడుగుతున్నారు. తల్లిదండ్రులు బియ్యం తీసుకుందా మని రేషన్ షాపుకు వెళ్తే అదనంగా కుటుంబ సభ్యులు పెరిగినట్లు గమనించారు. గత నెల సన్న బియ్యం సైతం తీసుకున్నామని అంటున్నారు. దరఖాస్తుదారులతో కాకుండా వారి తల్లిదండ్రుల రేషన్ కార్డులో పిల్లల పేర్లు కొన్ని కార్డులు జారీ అయినట్లు తమ దృష్టికి వచ్చిందని రెవెన్యూ అధికారులు తెలిపారు. దీనిపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారు కోరుతున్నారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళి



బిసిహక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రాములు



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బిఆర్అంబేద్కర్ ఆశయాల సాధనకై బహుజన రాజ్యాధికారం కోసం పోరాడేందుకు ప్రతినబూనాలని బిసిహక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు వలబోజు వెంకన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ 134 వ జయంతిని వరంగల్ కాశీబుగ్గ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వలబోజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు పరికరాల రమేష్, మండల కార్యదర్శి మేడిది అశోక్,నోముల ప్రతీప్, మల్లారెడ్డి, పి. రాజేష్, ఎస్. కె హఫీజ్ తదితరులుపాల్గొన్నారు

**ఎంసిపిఐ(యూ) ఆధ్వర్యంలో...**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో వరం గల్ లోని స్థానిక ఓంకార్ భవన్ లో అంబేద్కర్ చిత్రపటానికి ఎంసిపిఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి, రాష్ట్ర నాయకులు మందరవి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, రాష్ట్ర జిల్లా నాయకులు సుంచు జగదీశ్వర్, చంద్రయ్య, రాజిరెడ్డి, కొమురయ్య, సావిత్రి, నాగేష్, ఉదయ, రవి, మల్లికార్జున్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని పూర్తిగా అమలు చేయాలి

సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూపాలపల్లి పట్టణంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగాన్ని పూర్తిగా అమలు చేయాలని ప్రభుత్వాలను కోరారు. అంబేద్కర్ ఎంతో కష్టపడి, ఎన్నో అవమానాలను ఎదుర్కొని భారత రాజ్యాంగ నిర్మాత అయ్యారు అని అన్నారు. అంబేద్కర్ ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి కోరారు. ప్రపంచ మేధావిలో అంబేద్కర్ ఒకరు అని, కొంతమంది మనువాదులు అంబేద్కర్ దళితులకే మాత్రమే న్యాయం చేసాడని తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అంబేద్కర్ అందరి వాడని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అందరికీ సమన్యాయం చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని కాకుండా మనుధర్మ శాస్త్రన్ని అమలు చేయడంలో ముందుకు సాగుతుందని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు మీద ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, మరాఠి కాంతారావు, యాకుబ్ పాషా పీక రవి, రవీందర్, అజయ్, శేఖర్, పొన్నగంటి లావణ్య, గోలి లావణ్య, సంధ్య, స్వరూప, స్వప్న, పద్మ,భారతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించిన విద్యార్థులు

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వివిధ రంగాలలో వృత్తి పరంగా ఎక్కడెక్కడో స్థిరపడి, చదువు నేర్పిన గురువులను గుర్తుపెట్టుకుని సన్మానించాలి అనే ఆలోచనతో పూర్వ విద్యార్థులు అందరు ఏకమై గెట్ టుగెదర్ అనే కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. వరంగల్ జిల్లా పంతిని గ్రామ హైస్కూల్లో పదవ తరగతి 1995–96 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేడుకలు ఆదివారం నాడు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువును హాజరై విద్యార్థులను దీవించి,ఆశీర్వదించారు. దాదాపు 30 సంవత్సరాల తర్వాత కలుసుకున్న చిన్ననాటి విద్యార్థులు ఒకరినొకరు చూసుకొని పలకరించుకుంటూ అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మురిసిపోయారు. దంద్రులు, అందరు క్షేమంగా ఉండాలని మనసారా దీవిస్తున్నామని వారు విద్యార్థులను ఆశీర్వదించి దీవించారు.పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేడుకకు మమ్ములను హాజరు పరిచినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాబుద్ధులు నేర్పిన గురువులైన రామ్ నరసయ్య, కైలాసం, దయాకర్ రెడ్డి, దుర్గయ్య సార్లు మరియు విద్యార్థిని విద్యార్థులు రాజా చారి, కిరణ్, సుధాకర్, శ్రీధర్, బరిగల కుమారస్వామి,బాబు, సరస్వతి, సుధా, సంగీత, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు జయప్రదం చేయాలి




**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,అసెంబ్లీ టైగర్, ఎంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత అమరజీవి ఓంకార్ గారి శత జయంతి వార్షికోత్సవాలు జయప్రదం చేయాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు అన్నారు. వరంగల్ అండర్ బ్రిడ్జి సమీపంలోని ఓంకార్ భవన్లో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, అసెంబ్లీ టైగర్ ఎంసిపి, ఎంసిపిఐ, ఎంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు ప్రారంభ సభ మే 12 వ తేదీన మచ్చాపూర్ స్తూపం వద్ద జరుగుతుందన్నారు. కామ్రేడ్ ఓంకార్ త్యాగాలకు నిలువెత్తు ఆదర్శమని, రాజకీయాలకు వన్నె తెచ్చిన త్యాగధనులు అని చట్టసభల్లో ప్రజా ప్రతినిధులు ఎలా వ్యవహరించాలో వాటికి వన్నె తెచ్చిన మహోన్నత నేత అన్నారు. కామ్రేడ్ ఓంకార్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విరమణ తరువాత నర్సంపేట కేంద్రంగా మలి దశ భూపోరాటం ప్రారంభమైందని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా విస్తరించి లక్షలాది ఎకరాల భూ పంపిణీ చేయడం జరిగిందన్నారు. భూస్వాములు నరహంతక ముఠాలు కలిసి సాగించిన నిర్బంధంలో వందలాది మంది కార్యకర్తలు అమరత్వం పొందినారన్నారు. ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించాలని పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని, ప్రారంభం సభ మే 12 న కామ్రేడ్ ఓంకార్ స్మారక స్తూపం వద్ద జరుగుతుందని, అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనే కుమారస్వామి, ఎన్రెడ్డి హంసారెడ్డి, మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన చంద్రయ్య, నర్ర ప్రతాప్, కర్ర రాజిరెడ్డి, నాగెల్లి కొమురయ్య, మాస్ సావిత్రి నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, నగర నాయకులు ఐతం నగేష్, చీపురు ఒదయ్య, యెగ్గెని మల్లికార్జున్, నలివెల రవి, జటబోయిన నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27న వరంగల్‌లో రజతోత్సవ సమావేశం



**ప్రజాపక్షం/నర్సంపేట :** బిఆర్ఎస్ ప్రారంభించి 25 ఏళ్లు కావస్తుండడంతో పార్టీ ఆధ్వర్యంలో రజతో త్సవ సన్నాహాయ సమావేశాన్ని ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించడం జరుగుతుందని, అధిక సం ఖ్యలో కార్యకర్తలు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని నర్సంపేట మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహ రాములు, క్లస్టర్ ఇన్చార్జీలు మోతే జయపాల్ రెడ్డి, కోమండ్ల గోపాల్ రెడ్డి, మోతే పద్మనాభరెడ్డి, మోటురి రవి, మచ్చిక నర్సయ్య, కడారి కుమార స్వామి, తాళ్లపల్లి రాంప్రసాద్, గ్రామ ఇన్చార్జీలు బండారి రమేష్, కందుల రాజిరెడ్డి, పెద్ది శ్రీనివాసరెడ్డి, మచ్చిక రాజు, భూస రాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు చేరాల గోవర్ధన్, ఆంగోత్ సుధాకర్, లాల్ నాయకులు, ముసుకుల దేవేందర్ రెడ్డి, దార సతీష్, ధార రాజేందర్, మిరాల ఐలయ్య, చేరాల ప్రతాప్, రాకేష్, జార్జి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు తక్షణమే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి

✻ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి తూర్పు నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లను కేటాయించాలని, నిర్మించిన తరువాత అందించకుండా జాప్యం చేయడం తగ దని, జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని లేకపో తే పెద్ద ఎత్తున జర్నలిస్టులకు మద్దతుగా ఉద్యమం చేపడతామని, కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ డిమాండ్ చేశారు. ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానకర్తలైన జర్నలిస్టులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. నిత్యం వార్తల సేకరణలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కలం కార్మికులైన జర్నలిస్టులను ప్రభుత్వం ఇబ్బందులు పెట్టడం మానుకోవాలన్నారు. వరంగల్‌లో నిర్మించిన ఇళ్లను తక్షణమే అర్హత జాబితా ప్రకారం అందించాలన్నారు. రాజకీయ నాయకుల మెప్పు కోసం జాప్యం చేయడం తగదన్నారు. అనంతరం జర్నలిస్టులకు తమ పూర్తి మద్దతు ప్రకటించారు.

## భూపాలపల్లి స్మార్ట్ పాయింట్‌పై కేసు నమోదు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని మం జూరునగర్ శివారులో గల రిలయన్స్ కంపెనీకి చెందిన స్మార్ట్ పాయింట్ పై వరంగల్ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ కోర్టులో కేసు నమోదైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగ కు చెందిన తడుక సుధాకర్ అనే కొనుగోలుదారుడు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేందర్ంలోని మంజూరునగర్‌లో గల రిలయన్స్ స్మార్ట్ పాయింట్ లో గత ఫిబ్రవరి నెలలో సరుకులు కొనుగోలు చేయగా, వస్తువుల బిల్లులో అదనంగా రూ.1285లు వేయడాన్ని గుర్తించడం జరిగింది. ఈ విషయమై స్మార్ట్ పాయింట్ మేనేజర్ ను, సిబ్బందిని ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వలేదు. వెంటనే వినియోగదారుల హక్కుల కమిషన్ జిల్లా చైర్మన్ సిరంగి గోవర్ధన్ ను ఫిర్యాదు చేయగా, స్మార్ట్ పాయింట్ కు వచ్చి తనిఖీ చేశారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా బిల్లులో ఉన్న రైస్ బ్యాగ్ కొనుగోలు దారునికి అప్పగించినట్లుగా లేదు. దీనిపై కొనుగోలుదారుడు అడ్వకేట్ చిర్ర రాధాకృష్ణ ను సంప్రదించి వరంగల్ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ కోర్టులో కేసు వేయడం జరిగింది. అడ్వకేట్ చిర్ర రాధాకృష్ణ కొనుగోలు దారుని తరుపున వాదనలు వినిపించగా వాదనలు విన్న వినియోగదారుల ఫోరం కోర్టు చైర్మన్ సిసి నం. 51/25 నంబర్ గా కేసు నమోదు చేయడం జరిగింది. తదుపరి వాదన గురించి వచ్చే నెల 16 తేదీకి వాయిదా వేశారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఎత్తివేయాలి

### న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మండల వెంకన్న

**ప్రజాపక్షం/నర్సంపేట :** ఆపరేషన్ కధార్ ను వెంటనే ఎత్తివేయాలని, మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మండల వెంకన్న అన్నారు. సోమవారం నర్సంపేటలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో రౌండ్ టేండ్ సమావేశం పార్టీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ రౌండ్ టేండ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారులకు వచ్చిన బిజెపి ప్రభుత్వం ఛతీస్‌ఘడ్‌లో ఉన్న కోట్లాది రూపాయల విలువైన సహజ వనరులను సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడం కోసం భారతదేశ మూలవాసులైన ఆదివాసీలపై అతి క్రూరంగా గత మూడు, నాలుగు దశాబ్దాలుగా తీవ్రమైన మరణకాండము కొనసాగిస్తూనే ఉందన్నారు. ఆ ఆదివాసి సమాజానికి, ఆదివాసి ప్రజలకు అండగా ఉన్నటువంటి విప్లవకారులను బూటకపు ఎన్‌కౌంటర్ల పేరుతో అత్యంత అమానవీయంగా కిరాతకంగా హత్యలు చేస్తూ ఆదివాసి ప్రజలని భయ



భ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. 1990 నుంచి ఆపరేషన్ సంబంధాలు ఆపరేషన్ గ్రీన్ టైగర్స్ సల్వాజూడం ఆపరేషన్ కాగా వివిధ రకాల పేర్లతోటి లక్షలాది కేంద్ర సైన్యంతో మధ్యభారతాన్ని సరిహద్దు ప్రాంతంగా మారుస్తూ యుద్ధ వాతావరణ పరిస్థితిని కొనసాగిస్తుందని ఇది గాజా ఉక్రెయిన్లకన్నా కారణస్థితిని దాటిపోయిందని మన పక్కన ఉన్నటువంటి ఆదివాసి జీవితాలపై భారత సైన్యం తీవ్రంగా దాడి చేస్తున్న విధానాన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు వివిధ రాజకీయ పార్టీలు మానవతావాదులు వ్యతిరేకించాలని ప్రభుత్వ కార్పోరేట్ విధానాలకు అనుకూలంగా ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న పాలకులను నిలదీయాల్సినటువంటి ప్రశ్నించాల్సినటువంటి సమయం ఆసన్నమైందన్నారు. ఈ రౌండ్ టేండ్ సమావేశంలో సీపీఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు జనగాం కుమారస్వామి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గంగుల దయాకర్, ఎంసిపిఐయు జిల్లా నాయకులు కొత్తకొండ రాజమౌళి, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ బాధ్యులు రమేష్, భద్రు, సోషల్ థింకర్స్ ఫోరం బాధ్యులు రఘుపతి, జాజుల సాగర్, తెలంగాణ విద్యావంతుల వేదిక నర్సంపేట డివిజన్ కన్వీనర్ సాంబరాతి మల్లేశం, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు గోవర్ధన్ చారి, బీసీ టీచర్స్ ఫోరం బాధ్యులు గిరిగాని శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దళిత రత్న కల్లేపల్లి ప్రణయ్ దీప్ మాదిగ, న్యూ డెమోక్రసీ పార్టీ డివిజన్ నాయకులు గట్టి కృష్ణ, గొర్రె ప్రదీప్, భీమ గాని మల్లయ్య, ఆకుల వెంకట స్వామి, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువేరు పూలక్క, జిల్లా నాయకురాలు సౌందర్య, పివైఎల్ జిల్లా నాయకులు బిక్షపతి అశోక్, ఐలయ్య, భోగి, సారంగపాణి, సామన్న, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** అంబేద్కర్ ఆశయాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు,మాజీ ఎంపిపి రాణీ బాయి ,పిఆర్టియూ తెలంగాన జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్, ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు అమీన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలివద్ద ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షు డు బెల్లంపెల్లి సురేష్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపెల్లి సురేష్ ను కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేకుర్తి శంకరయ్య ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు కట్కం అశోక్,మండల మైనారిటీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అస్రార్ ఖురేషి, పిఆర్టియూ మండల అధ్య క్షుడు ఎల్కటి శరత్,మస్జిద కమిటీ అధ్యక్షుడు గయాస ఖాన్,కార్యదర్శి సలావుద్దీన్,నాయకులు మజహర్, బిజేపీ నాయకుడు ఐలయ్య యాదవ్,దంద్రు దేవేందర్, ముత్యం,దళిత సంఘ నాయకులు మెరుగు పెద్ద సమ్మ య్య,నల్లబూగ ధర్మయ్య,మోతె సాంబయ్య,చేకుర్తి శంక రయ్య, మాదిగ యువసేన మండల అధ్యక్షుడు మంథని రవితేజ,ఎమ్మార్పిఎస్ పట్టన అధ్యక్షుడు సదానందం, లింగాల సాగర్,ప్రముఖులు,మేధావులు,వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కాటారం:** మండలకేంద్రంలని ప్రధాన చౌరస్తా వద్ద భారత రాజ్యంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి,తహసీల్దార్ నాగరాజు,ఎంపిడిఓ బాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి మధు,మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య,కాంగ్రెస్ పార్టీ డివిజన్ యూత్ అధ్యక్షుడు చీమల సందీప్,ఆదర్శ విద్యాసంస్థల చైర్మెన్ జనగాం కరుణాకర్ రావు,నేతకాని సంఘం జిల్లా కోఆర్డినేటర్



గంట దేవదాస్,మాజీ ఎంపిటిసి రవిందర్ రావు,ఇల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి,బూపెల్లి రాజు, ఆత్కురి కుమార్ తదితరులు పాల్గొన్నారు.,

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని తెలుగు దేశం పార్టీ నాయకులు భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని డా. బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివా ళులు అర్పించడం జరిగింది. ఈ సందర్బంగా తెలుగుదేశం పార్టీ భూపాలపల్లి జిల్లా నాయకులు మొక్కిరాల జనార్ధన్ రావు మాట్లాడుతూ, మహనీయుడు అంబేద్కర్ జయంతి సందర్బంగా హృదయపూర్వకంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జిల్లా నాయకులు బయ్యాన మహేందర్, బయ్యాన సంధ్యారాణి, వరంగల్ పార్లమెంట్ ఆడహాక్ కమిటీ మెంబెర్ మాచర్ల నగేష్, బంటుపల్లి పాల్గుణ, మురుకుంట్ల రమేష్, కీర్తి శ్రీను పాల్గొన్నారు.

# హార్వెస్టర్ ఢీకొని మహిళా కూలీ మృతి

### మరో మహిళకు గాయాలు

**ప్రజాపక్షం/టేకుమట్ల:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెంకట్రావుపల్లి తాటివనం వద్ద సోమవారం సాయంత్రం 4 గంటలకు హార్వెస్టర్ ఢీకొని దాసరి కనకమ్మ (55) మహిళా కూలి మృతి చెందింగా, రాగుల వసంత అనే మరో మహిళ కి కాలు విరిగి తీవ్రగాయాల పాలవడంతో స్థానికులు ఆ మహిళను చిట్యాల ఆసుపత్రికి తరలించారు. స్థానికులు తోటి కూలీలు తెలిపిన వివరాల ప్రకారం, పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం మొట్లపల్లి గ్రామానికి చెందిన మహిళా కూలీలు, ఆటోలో టేకుమట్ల మండలం వెంకట్రావుపల్లి లో మేల్ ఫిమేల్ వరిలో బెరుకులు ఏరేందుకు కూలి పనికి వెళ్తున్నారు. కూలీల ఆటో ముందు హార్వెస్టర్ వెళ్తుండగా, వెంకట్రావు పల్లె నుంచి బస్సు ఎదురుగా రావడంతో హార్వెస్టర్ ను డ్రైవర్ వెనక్కి తీసే ప్రయత్నంలో, వెనుక ఉన్న ఆటోని గమనించక ఆటోలో ఉన్న వారు ఎంత కేకలు వేసిన ఫుల్ సౌండ్ పెట్టుకొని పాటలు వింటున్న డ్రైవర్ వినిపించుకోకుండా వెనక్కి తీస్తున్న క్రమంలో భయాందోళన





చెందిన ఇద్దరు మహిళలు హార్వెస్టర్ ఆటోని ఢీకొట్టుతోందని ఆటోలో నుంచి దిగడం తో ఆ హార్వెస్టర్ దిగిన మహిళల ను ఢీకొని వారి పైనుంచి వెనక్కి వెళ్ళింది. ఈ ప్రమాదంలో దాసరి కనకమ్మ మృతి చెందగా, రాగుల వసంతకి కాలు విరిగింది. వెంటనే తేరుకున్న ఆటోడ్రైవర్ నాగరాజు ఆటోని వరివర్స్ తీసుకు వెళ్లడంతో మిగతా మహిళలకు ఎలాంటి ప్రమాదం జరగలేదని, లేదంటే ఆటోలో ఉన్న వారందరికీ ప్రమాదం జరిగేదని, కూలీలు స్థానికులు తెలిపారు. హార్వెస్టర్ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. కాగా హార్వెస్టర్ కుందన పెల్లి గ్రామానికి చెందిన జంగాపల్లి రమేష్ దిగా గుర్తించారు. సంఘటన స్థలానికి టేకుమట్ల పోలీసులతో పాటు కాల్వ శ్రీరాంపూర్ పోలీసులు చేరుకొని వివరాలు సేకరించి. మృతదేహాన్ని చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ టి గ్రామంలో వ్యవసాయ పనులు చేస్తున్న మహిళలపై లారీ బోల్తా పడి ఇద్దరు మహిళలు మృతి చెందిన సంఘటన నెల గడవకముందే మరో మహిళ కూలి మృతి చెందడం పట్ల ఇతర కూలీలంతా భయాందోళన చెందుతున్నారు.

## అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకు సాగాలి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేడ్కర్ ఆశయాలు, ఆలోచనలతో ముందుకు సాగాలని వక్తలు అన్నారు. సోమవారం ఆయన జయంతిని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గ్రామాల్లో సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా వివిధ సంఘాలు, పార్టీల నాయకులు అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేడ్కర్ ముందు చూపుతో భారత దేశానికి అతి పెద్ద రాజ్యాంగం అందించడంలో ఎనలేని కృషిచేసారని కొనియాడారు. ఆయన బలహీన వర్గాల అభ్యున్నతికి నిర్విరామంగా పనిచేసి వారికి హక్కులు కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## సిసి కెమెరా ఏర్పాటు



**ప్రజాపక్షం/కమలాపూర్:** భవిష్య సేవా ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం గుండేడు గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నాగపురి రాజు గౌడ్ మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన స్వగ్రామంలో పోలీసు వారి సూచనల మేరకు శాంతి భద్రతల పర్యవేక్షణ కొరకై సిసి కెమెరాలు అందించడం జరిగిందని, నేడు ఇన్‌స్పెక్టర్ పి. హరికృష్ణ గ్రామ పెద్దల సమక్షంలో సిసి కెమెరాలు ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు లక్ష్మ ణ రావు, వలిగే సాంబరావు, ఉపాసి తిరుపతి రావు,మేకల రవి, పార్టీల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ త్రిమోతికి సన్మానం



**ప్రజాపక్షం/కమలాపూర్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకోని వెనుకబడిన కుటుంబం నుంచి పిహెచ్‌డిని పూర్తి చేసిన కమలాపూర్ మండలంలోని దేశరాజుపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ దాసరి త్రిమోతి ని ఆల్ ఇండియా యూనివర్సిటి వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్ తో పాటు హన్మకొండ జిల్లా కాకతీయ యూనివర్సిటి బోర్డు సభ్యులు సన్మానించి అభినందించారు.

## ఆకట్టుకున్న వార్షికోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/కాటారం:** మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో వార్శికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్వనలు ఇచ్చారు.యూకెజి విద్యార్థులకు ప్రీ స్కూల్ గ్రాడ్యుయోషన్ సర్టిఫిట్లు,జ్ఞపికలను అందించారు.అనంతరం ఆదర్శ విద్యా సంస్థల చైర్మెనవ కరుణాకర రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించి ఉన్నతంగా ఎదగాలని అన్నారు.గత 35 సంవత్సరాలుగా ఎందరో విద్యార్థులకు ఉత్తమ విద్యనందిస్తూ ఉన్నతంగా ఎదగడానికి కృషి చేస్తున్నామని ఎందరో విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని అన్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కార్తిక రావు, పిన్స్‌పల్ కృషిత ఉపాద్యాయినీ ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# మహనీయుల చరిత్ర చదవాలి: జ్ఞానం పెరుగుతుంది

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** మహనీయుల చరిత్ర చదవాలి , మహనీయుల చరిత్ర చదవడం వల్ల జ్ఞానం పెరుగుతుందని టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సోమవారం డా. బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సంగారెడ్డి లోని పాతబస్టాండ్ వద్ద ఆయన చిత్ర పటానికి టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి ,డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ విగ్రహానికి ఎస్పీ పరితోష్ ఫంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌లు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరే మహనీయుల చరిత్ర చదవాలని, మహనీయుల చరిత్ర వల్ల జ్ఞానం పెరుగుతుందన్నారు. అంబేదర్కర్ ఆశయ సాదనకు కృషి చేసి ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలన్నారు. బడుగు ,బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన మహోన్నత వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ జీవితాన్ని స్పూర్తిగా తీసుకొని సమాజంలో అసమానతలను రూపుమాపడానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని హితువు పలికారు. మహిళల అభివృద్ధి ,సమానత్వం కోసం అంబెద్కర్ రాజ్యాంగం రచించారని ఆయన చూపిన మార్గంలో మనమంతా ముందుకు సాగాలని ఆమె తెలిపారు. అన్ని వర్గాలలో సామాజిక రుగ్మతలను రూపుమాపడాన్నారు. సామాజిక వివక్ష లేని సమాజమే నిర్మించాలని కోరారు. ప్రపంచ వ్యాప్తంగా బిఆర్ అంబెద్కర్ అంటే ఎనలేని గుర్తింపు ఉందని ఆయన చేసిన సేవలు ,ఆయన పోరాటాల వల్ల అనేక అంతరాలు తొలగి పోయాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అంతకు ముందు విద్యార్థులు చేసిన సంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అబివృద్ధి అధికారి అఖిల్ రెడ్డి, ఎస్సీ ఈడీ కార్పొరేషన్ అధికారి రామాచారి ,బిసీ అభివృద్ధి అదికారి జగదీష్, గ్రంథాలయ సంస్థల అద్యక్షుడు అంజయ్య ఆర్‌డిఓ రవీందర్ రెడ్డి, డిఎస్‌పి సత్తయ్య గౌడ్, జిల్లా అదికారులు అంబేద్కర్ సంఘాల నాయకులు ,సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అందరికీ రాజ్యాంగ ఫలాలు అందించిన వ్యక్తి డాక్టర్ అంబేద్కర్



**ప్రజాపక్షం/సదాశివపేట:** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 జయంతి సందర్బంగా టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని బిఆర్ అంబెద్కర్ విగ్రహానికి పూల మాల వేసి అంబెద్కర్ దేశానికి చేసినటువంటి సేవలను కొనియాడారు. అగ్రవర్ణము, అట్టడుగు వర్ణము, అనేటువంటి తేడా లేకుండా అందరికి రాజ్యాంగ యొక్క ఫలాలు అందించిన మహోత్నత వ్యక్తి రాజ్యాంగబద్దంగా అందరికి కూడా పరిపాలన వ్యవస్థలో పాలు పంచుకునే అవకాశం కల్పించిన మహనీయుడు బిఆర్ అంబెద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబెద్కర్ యువజన సంఘం అద్యక్షులు గొంగుళూరు ప్రభు ,సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అద్యక్షుడు ,చాట్ల సిద్దన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు. మాజీ వైస్ చైర్మన్ పిల్గొడి విశ్వనాథం, మాజీ కౌన్సిలర్‌లు అరుణ్‌కుమార్, శంకర్ గౌడ్, గుండు రవి కుమార్, నాగరాజుగౌడ్, ఆత్మకమిటీ డైరెక్టర్‌లు రాములు గౌడ్, సాబేర్, మంజీర రైతు సమాఖ్య అద్యక్షుడు తుమ్మల పల్లి వృధ్వీ రాజ్ కాంగ్రెస్ నాయకులు విష్ణు వర్దన్ రెడ్డి, శరత్ చంద్ర గుప్త ,ముగిలి భరత్, వీరన్నస్వామి, రఘువేందర్, వాజీద్, తుకారాం , లడ్డు వెంకన్న జావేద్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ మోసాలు సైబర్ క్రైమ్ పై ప్రజలకు అవగాహన

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో సోమవారం రోజున ఎస్సై బి.రాజేష్ ఆధ్వర్యంలో నందిగామ వద్ద గ్రామం లో ప్రజల తో సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. బెట్టింగ్ యాప్ ల గురించి, ఫోన్ల ద్వారా డబ్బులు మోసం చేసి తీసుకునే నేరాల గురించి వివరించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపినారు. రైతులు రోడ్డుపై దాన్యం ఆరబోయరాదని, అన్నం పెట్టే రైతులు అజాగ్రత్తతో రోడ్లపై ధాన్యం కుప్పలు పోయడం వల్ల ప్రమాదాలు జరిగి మరణించిన వారి కుటుంబాలు వీధి పాలవుతున్నాయని ఆయన తెలిపారు. ఈ అంశాలపై జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్డుపై ధాన్యాన్ని ఆరబోయ వద్దని రైతులకు హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజాంపేట ఏఎస్ఐ జైపాల్ రెడ్డి, పీఎస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఒకే పాఠశాలల్లో చదువుకున్నారు. ఎంతో ఆత్మీయంగా గడిపిన వారు వెల్దుర్తి మండలం కుక్కునూరు ప్రాథమిక పాఠశాలలో 1979లో ఏడవ తరగతి అయిపోగానే ఉన్నత పాఠశాలలో చదువు కోసం వేరే వేరే ప్రాంతాలలోకి వెల్లి విడిపోయారు. అయితే సంవత్సరాలు క్షణాల్లో గడిచిపోయాయి అందరూ జీవితాల్లో స్థిరపడ్డారు. తమ చిన్ననాటి స్నేహితులు ఎలా ఉన్నారు.. ఏమి చేస్తున్నారు. తెలుసుకోవడానికి వాట్సప్ ప్రపంచం కొంతమందిని దగ్గరికి చేర్చింది. సోమవారం మెదక్ లోని ఓ మిత్రుడు ఇంటిని వేదిక చేసుకుని కలుసుకున్నారు. 46 సంవత్సరాల తర్వాత విడిపోయి తిరిగి కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. మళ్లీ కలుస్తామనుకోలేదని భగవంతుడే ఇలా కల్ల కల్పించారని కల్పించారని సంతోషం వ్యక్తం చేశారు. సంవత్సరానికోసారి తప్పకుండా కలుసుకుందామని మిగతా స్నేహితుల అడ్రస్సులు సేకరించి వచ్చే సంవత్సరం అందరం కలుసుకునేలా చర్యలు తీసుకుందామని నిర్ణయించుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో నర్సింలు, భాస్కర్, వెంకటేశం, నరేష్, గంగాధర్, యాదయ్య, లక్ష్మి, నరసింహారావు, పద్మ, యమున, రాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన ప్రజాస్వామ్య భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక టిఎన్జిఓ భవన్ లో ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలలో మాట్లాడుతూ అంటరానితనం, నిరక్షరాస్యత నిర్మూలన, బడుగు బలహీన వర్గాల, ముఖ్యంగా మహిళల హక్కుల కోసం రాజ్యాంగంలో ప్రధాన అంశాలు పొందుపరిచిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారిని స్మరించుకున్నారు. అనంతరం కలెక్టరేట్లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారి శశికళ ఏర్పాటుచేసిన జయంతి ఉత్సవంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, డిఆర్ఓ భుజంగరావు, డిఎంహెచ్ఓ శ్రీరామ్, డిసిహెచ్ఎస్ సూపరింటెండెంట్ శివదయాల్, మెప్మా పిడి ఇందిరా, డీఎస్పీ ప్రసన్నకుమార్, సిఐ నాగరాజు లతో కలసి పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమాలలో టీఎన్జీవో జిల్లా సహ అధ్యక్షులు ఎండి ఇక్బాల్ పాషా, ఉపాధ్యక్షులు ఫణి రాజ్, కోటి రఘునాథరావు, శివాజీ, కార్యవర్గ సభ్యులు సతీష్, వనదుర్గ ప్రశాంత్, నగేష్, నాగరాజు, హైమద్, మొగులయ్య, తులసి రామ్, శివరాం, జనార్ధన్, విక్రమ్ స్వామి, అస్తరుగళ్ల బాలరాజ్, మురళి, దుబాషి సంజీవ్, కల్లూరి సంజీవ్ రామస్వామి, అలారం రత్నయ్య, గంగుల శ్రీనివాస్, యాదగిరి, సురేష్, పద్మారావు, నాగరాజు, నోముల శ్రీకాంత్, సామెల్, పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**ప్రజాపక్షం/కౌడిపల్లి:** హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని హాస్టల్ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మండిపడ్డారు. సోమవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని సమీకృత బాలికల వసతి గృహాన్ని ఆమె సందర్శించారు. ఆదివారం హాస్టల్ విద్యార్థులు అల్పాహారం తిని అస్వస్థకు గురైన విషయాన్ని తెలుసుకొని ఎమ్మెల్యే వసతి గృహంలో సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి హాస్టల్ సౌకర్యాల గురించి తెలుసుకున్నారు హాస్టల్లోని అన్ని రూములు తిరిగి పరిస్థితిని ఆరా తీశారు. హాస్టల్లో కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని సిబ్బందిపై మండిపడ్డారు. ప్రభుత్వం మిస్ చార్జీలు పెంచి ఇస్తున్నప్పటికీ హాస్టల్లో బియ్యం చింతపండు తప్ప ఏ ఒక్క వస్తువు లేకపోవడం విడ్డూరమన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజుకి ఫోన్ చేసి విషయాన్ని తెలియజేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ వేసవి సెలవుల పూర్తి అయ్యేనాటికి హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్యంపై ఆరా తీసి వైద్యులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు డాక్టర్ శ్రీకాంత్, వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా, నాయకులు దుర్గా రెడ్డి, పోలా నవీన్ కుమార్, కిషోర్ గౌడ్, సందీప్ కుమార్, సారా ప్రతాప్ గౌడ్, హాస్టల్ వార్డెన్ నర్సమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మిత్రుడి 20వ వివాహ వార్సికోత్సవ శుభాకాంక్షలు

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**ప్రజాపక్షం/సదాశివపేట:** సదాశివపేట పట్టణంలోని 12వ వార్డు కు చెందిన తాలెల్మ రాణి. రామన్న దంపతులకు 20వ వార్షికోత్సవ శుభాకాంక్షలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన మిత్రుని దంపతులకు తెలిపారు. తదనాంతరం దందపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక ఈశ్వర మార్కండేయ దేవస్థానం ఆలయ ప్రాంగణంలో ఆ మహాశివునికి ప్రత్యేక అభిషేకము, పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఇట్టి కార్యక్రమంలో మహేశ్వర్ పురోహితులు ,భక్తులు , పవన్ గౌడ్ , పాశు కంటి రజనీకాంత్, శేఖర్, కళావతి, స్వరూప, సోమ శంకర్, యెన్నం శ్రీవిద్య , రామకృష్ణ, విఘ్నేస్, తదితరులు పాల్గొన్నారు.

## భార్యను ఘోరంగా కడతేర్చిన కసాయి భర్త

**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి:** పెద్ద కంజర్ల గ్రామ పంచాయతీ పరిధిలో భార్యను ఘోరంగా కడతేర్చిన కసాయి భర్త సంఘటన చోటు చేసుకుంది. కుటుంబ కలహాలతో కట్టుకున్న భార్యను ఘోరంగా కడతేర్చాడు ఓ కసాయి భర్త భార్యను రోకలి బండతో భాది హత్య చేయడమే కాకుండా అడ్డు వచ్చిన అత్తపై విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. వివరాల్లోకి వేళ్తే జిన్నారం మండల కిష్టాయిపల్లికి చెందిన సురేష్ కు పెద్ద కంజర్లకు చెందిన రమీలతో ఐదేళ్ల కింద వివాహం జరిగింది. వీరికి మూడేళ్ల కూతురు సాత్విక ఉంది. భార్యభర్తల మద్య గొడవలు జరిగి కొంత కాలంగా దూరంగా ఉంటున్నారు. బార్య రమీల నెల రోజుల క్రితం నుంచి పెద్ద కంజర్లలోని తన పుట్టింట్లో ఉంటుంది. అయితే గొడవలు పరిష్కరించుకోవడానికి మంగళవారం పెద్ద ల సమక్షంలో పంచాయతీ పెట్టారు. ఈ క్రమంలో నిందితుడు సురేష్ సోమవారం పెద్ద కంజర్లోలోని అత్తగారింటికి వచ్చాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో మద్యాహ్నాం ఒంటి గంట సమయంలో భార్య రమీల (25) భర్త బలంగా కొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందింది. భార్య భర్తల మద్య గొడవను ఆపేందుకు ఆడ్డు వచ్చిన అత్త కవిత పై సైతం అల్లుడు సురేష్ దాడి చేశాడు. దీంతో ఆమెకు తీవ్ర గాయలయ్యాయి. కవితను చికిత్స నిమిత్తం సంగారెడ్డి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. స్థానికులు పిర్యాదుతో పటాన్ చెరు సీఐ వినాయక రెడ్డి, క్లూస్ టీంతో ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వినాయక్ రెడ్డి తెలిపారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచ ఏర్పాటు చేయండి సార్

**ప్రజాపక్షం/రేగోడు:** రేగోడు మండల కేంద్రంలోని గజవాడ గ్రామలో ఉరు చివరలో రోడ్డు పక్కనే విద్యుత్ ట్రాన్స్పర్ ఉన్నందువలన చుట్టు పక్కల కంచ లేకుండా ఉన్నందువలన చిన్న పిల్లలు మూగజీవులు ప్రమాదాలు జరిగే అవకాలు ఉన్నాయని అన్నారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి విద్యుత్ ట్రాన్స్పర్ కంచ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు .

## చెట్టును ఢీ కొట్టిన కారు



**ప్రజాపక్షం/కొండపాక:** అదుపు తప్పి కారు చెట్టుకు ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన కొండపాక మండలం మర్పడగ శివారులో సోమవారం తెల్లవారు జామున జరిగింది.వివరాల్లోకి వెళ్తే కామారెడ్డి జిల్లా గాంధారి మండలం గండివేటు గ్రామానికి చెందిన నామాల అనిల్ కుమార్ హైదరాబాద్ బొడుప్పల్‌లో నివాసం ఉంటూ హోటల్ నందు పని చేస్తున్నాడు.అతని స్నేహితుడు కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం దేశాయి పేటకు చెందిన సాయిబాబాతో కలిసి సిద్దిపేటలో ఉంటున్న వారి స్నేహితులను కలవడానికి కారులో హైదరాబాద్ నుంచి కొండపాక మీదుగా సిద్దిపేట వైపు వెళ్తున్న క్రమంలో అదుపు తప్పిన కారు మర్పడగ శివారులో చెట్టుకు ఢీ కొట్టింది.దాంతో అనిల్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందగా సాయిబాబాకు తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం తెలుసుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది శ్రీకాంత్ శ్రీనివాస్‌లు చేరుకొని రెస్క్యూ టీమ్‌తో కారులో ఇరుక్కుపోయిన వారిని సుమారు రెండు గంటల పాటు శ్రమించి బయటకు తీశారు.అప్పటికే అనిల్ మృతి చెందగా సాయిబాబాకు తీవ్ర గాయాలు కావడంతో ఆయనకు ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్ తెలిపారు.

## కొమురవెల్లిలో చలివేంద్రం ప్రారంభం




**ప్రజాపక్షం/కొమురవెలి:** కొమురవెల్లి మండల కేంద్రంలో బీఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి ప్రారంభించాడు.ఈ సందర్భంగా కొమురవెల్లి మల్లన్న దర్శనముకు వచ్చే భక్తులతో పాటు ప్రయాణికులు, బాటసారులు వేసవి నేపథ్యంలో దప్పికను తీర్చుకునేందుకు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.చలివేంద్రంలో నీళ్లు తాగిన పలువురు బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డిని అభినందించడంతో పాటు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల నాయకులు, బీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికే దిక్సూచి అంబేద్కర్

**ప్రజాపక్షం/కొమురవెలి:** ప్రపంచానికే దిక్సూచి అంబేద్కర్ అని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ అన్నారు.సోమవారం కొమురవెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మహాదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు చేసిన కృషి చిరస్మరణీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించారని, ఆయన కృషి కారణంగానే ప్రపంచంలో భారతదేశం బలమైన ప్రజాస్వామ్యం దేశంగా ఆవిర్భవించిందని ప్రపంచంలో గొప్ప రాజ్యాంగంగా మన భారత రాజ్యాంగం నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు, వివిధ గ్రామశాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,వివిధ గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, దళిత సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో 'మెడికల్ ఫార్మసి' హర్షనీయం

**ప్రజాపక్షం/అక్కన్నపేట(హుస్నాబాద్:** మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న హుస్నాబాద్‌లో విభిన్న పరిశ్రమల స్థాపనతో పాటు వ్యాపార రంగాల్లో అన్ని వర్గాల ప్రజలకు సేవలు సులభతరమవుతున్నాయని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు.సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో 'హుస్నాబాద్ మెడికల్ ఫార్మసీ అండ్ సర్జికల్స్' ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.హుస్నాబాద్ ప్రాంత ప్రజలు ఆరోగ్య రిత్యా మెరుగైన వైద్య సేవల్ని పొందడంలో మెడిసిన్ (మందులు)కు అత్యంత ప్రాధాన్యత కల్గివుందని ఈ సందర్భంగా సుదూర ప్రాంతం నుంచే వచ్చే ప్రజలకు హుస్నాబాద్ మెడికల్ ఫార్మసీ ఎంతగానో దోహదపడుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య,ఫార్మసీ ప్రతినిధులు ఆంజనేయులు,వేణు,మహేందర్,తిరుపతి,నరేష్,తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంత సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేద్దాం



**ప్రజాపక్షం/తొర్రూరు :** డివిజన్ కేంద్రంలో తొర్రూరు ప్రాంత ప్రజా సమస్యల పోరాట వేదిక ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను ఉధృతం చేద్దామని ప్రజా సమస్యల పోరాట వేదిక కన్వీనర్ తమ్మెర విశ్వేశ్వర్ రావు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు బందు నారాయణ అన్నారు. పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద తొర్రూరు ప్రాంత సమస్యల పరిష్కారం కోసం సోమవారం రిలే నిరాహార దీక్షను చేపట్టారు. రిలే నిరాహార దీక్ష పోరాట వేదిక కో కన్వీనర్లు కొత్తపల్లి రవి, బొల్లం అశోక్‌లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రంలోని అంగడి స్థలంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న పశువుల సంతని మరోచోటకు మార్చాలన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు కోసం తొర్రూరు ఈ ప్రాంత అఖిలపక్ష రాజకీయ నాయకులు ప్రభుత్వం దగ్గరికి తీసుకొని వెళ్లి సంబంధిత మంత్రులపై ఒత్తిడి తేవాలన్నారు. విశ్రాంత ఉద్యోగుస్తులకు ఇబ్బంది లేకుండా ఏటీఓ కార్యాలయం గతంలోనే మంజూరైనా విధులు మాత్రం మరిపెడలో నిర్వహించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా తొర్రూరులోనే ఏటీవో కేంద్రాన్ని ఏర్పాటు చేసి పెన్షనర్ల బాధలను తొలగించాలని డిమాండ్ చేశారు. తొర్రూరు మున్సిపాలిటీకి ఇరువైపులా ప్రధాన రహదారికి డ్రైనేజీతో రోడ్డుకు మధ్యలో మీద పడిన వర్షపు నీరు బయటకు ఎలా వెళ్తాయని, వర్షాకాలం ప్రారంభం నుంచి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవడమే కాకుండా దుర్వాసన, అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందన్నారు. తక్షణమే యుద్ధ ప్రాతిపదికన ఇరువైపులా ప్రధాన రహదారి నుండి డ్రైనేజీ వరకు నూతన రోడ్డు నిర్మాణం చేయాలని, వర్షపు నీరు వెళ్లే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా సమస్యల పోరాట వేదిక డిమాండ్ చేసిన సమస్యల పరిష్కారం కోసం అంబేద్కర్ జయంతి సందర్భంగా నిరాహార దీక్షలు ప్రారంభించి ఈ నెల 17 వరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ రిలే దీక్షలకు సంఘీభావంగా యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, మండల అధ్యక్షులు కొండ నాగమల్లయ్య, టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు కొండం జనార్దన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సోమారపు ఐలయ్య, ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షులు సుధాకరాచారిలు మాట్లాడారు. ఈ దీక్షలో సీపీఐ జిల్లా నాయకులు ఓమ బిక్షపతి, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ముంజంపల్లి వీరన్న, సీపీఎం మండల కార్యదర్శి ఎండి.యాకూబ్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు, ఉడుగుల లింగయ్య, బంధు మహేందర్, సెగ్గెం యాకయ్య, గూడెల్లి ఎల్లయ్య, జాటోతు బిక్షపతి, యాకూబ్, వెంకన్న, శ్రీను, యాకయ్య పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండి.అమీర్ పోరాట వేదిక నాయకులు చేపట్టిన దీక్షకు సంఘీభావం తెలిపారు.

# అంబేద్కర్ చరిత్ర అందరికీ స్ఫూర్తిదాయకం



**ప్రజాపక్షం/మరిపెడ:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చరిత్ర అందరికీ స్ఫూర్తిదాయకమని మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ పేదరికం అంటరానితనం, సామాజిక న్యాయం, విద్యతోనే సాధ్యమని ఉన్నత చదువులు చదివి దేశ రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ అని అన్నారు. రాజ్యాంగ రిజర్వేషన్ ఫలాలు నేడు వెనుకబాటుకు గురైన పేదలకు వెలుగు కలిగిస్తున్నట్లు ఆయన తెలిపారు. నేటి తరం యువత మహనీయుల జీవిత చరిత్రలను విధిగా అధ్యయనం చేసి వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నవీన్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎడెల్లి పరశురాములు, సైదులు, వీరబాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిస్కారం కోసమే భూ భారతి



**ప్రజాపక్షం/ కొండాపూర్ :** భూ సమస్యలకు పరిష్కారం చూపడానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని టీజీఐఐసి చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి అన్నారు. సోమవారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన భూభారతి ప్రారంభ కార్యాక్రమాన్ని సంబందించి వీడియో కాన్ఫెరెన్స్‌ను కొండాపూర్‌లోని రైతు వేధికలో ప్రత్యేక్ష ప్రసారం ద్వారా టీజీఐఐసి చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి,జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్, పాల్గొన్నారు. ఈ సందర్బంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ధరణిపోర్టల్ కారణంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో భూ సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. భూ భారతితో రెవెన్యూ సమస్యలకు పరిష్కారం లభించే విధంగా చట్టాన్ని పకడ్బందీగా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మేన్ వై .ప్రభు, వ్యవసాయాధికారి వెంకటలక్ష్మి ,తహసీల్దార్ అశోక్, ఏఓ గణేష్ , సోసైటీచైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సింహ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/ కొండాపూర్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలను పురస్కరించుకొని మండల పరిధిలోని గొల్లపల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా అంబెద్కర్ విగ్రహానికి పూల మాల వేసి గ్రామస్థులు నివాళ్లులర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, ఎల్లయ్య, శివ్వయ్య రమేష్, శేఖర్ ,సతీష్, భాను, గ్రామ యువకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/పటాన్‌చెరు:** పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరు గాలం కష్టించి పండించిన దాన్యాన్ని ధళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గం వ్యాప్తంగా రైతులకు అనుగుణంగా దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం విక్రయించే సమయంలో ధాన్యంలో తేమ శాతం లేకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ రాఘవేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహ రెడ్డి డైరెక్టర్లు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడు



**ప్రజాపక్షం/గజ్వేల్:** భారత రాజ్యాంగ రూపశిల్పి, బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి, న్యాయ శాస్త్ర వేత్త, ప్రజాస్వామ్య పరిరక్షకుడు, సంఘసంస్కర్త మహామేధావి డాక్టర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహీత, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు యువజన ప్రతినిధులతో కలిసి గజ్వేల్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని, వారు చూపిన మార్గంలో పయనిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో రఘుపతి, స్వామి, కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### కొండాపూర్ లో

**ప్రజాపక్షం/కొండాపూర్:** భారత రాజ్యాంగ నిర్మాత , బడుగు బలహీన వర్గాల హక్కులపై పోరాడిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని తహసీల్దార్ అశోక్ అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను కొండాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, రమేష్, రవి కాంత్, జూనియర్ అసిస్టెంట్లు ,కంప్యూటర్ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

### దంతాలపల్లిలో

**ప్రజాపక్షం/దంతాలపల్లి:** ప్రపంచ మేదావి,భారత రాజ్యంగా నిర్మాత,బడుగు,బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవలను మండలకేంద్రంతో పాటు కుమ్మరికుంట్ల,పెద్దముప్పారం,రెపోణి,అయా గ్రామల్లో సోమవారం ఘనంగ నిర్వహించారు.ప్రజా సంఘల నాయకులు,కుల సంఘల నాయకులు,అంబెద్కర్ వాదులు, యువజన సంఘులు అంబెద్కర్ విగ్రాహానికి పూలమలలు వేసి నివాళులు అర్పించారు.ముఖ్యఅతిదులుగా డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ ఉత్సవల్లో పాల్గోని అయాన మాట్లడుతు స్వేచ్ఛ,సమానత్వం కోసం బలహిన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అంబెద్కర్ అని కోనియాడారు.భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహినవర్గాల ప్రజలకు అందినప్పడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు.రాజ్యాంగంలో కల్పించిన హక్కల కోసం యువత అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరంగా పోరాటలు చేయాలని పిలుపున్నిరు.ఈ కార్యక్రమంలో తోర్రూర్ మర్కెట్ కమిటి వైస్ చెర్మన్ భట్టు నాయక్,పిపిసిఎస్ చైర్మన్ సంపెట రాము,పోనోటి బాలజి, మంగి సంపత్,శ్రవన్,తదితరులు పాల్గొన్నారు.

### సదాశివపేటలో

**ప్రజాపక్షం/ సదాశివపేట:** సదాశివపేటలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గొంగ్లూరు ప్రభు ఆధ్వర్యంలో సోమవారం నాడు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ,గొగ్లూరి ప్రభు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ ం ద్వారా ప్రతి ఒక్కరికి హక్కులను కల్పించడం జరిగిందన్నారు. బడుగు ,బలహీన వర్గాల కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చౌదరి, ప్రకాష్, గొంగ్లూరి ప్రజీత్ కుమారి, సునీల్, దుర్గా, సునందరావు, దప్పు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/మద్దూరు/ధూళ్మిట్ట:** చదువును ఆయుధంగా చేసుకుని తన జీవితంలో ముందుకుసాగి.. భారతదేశం గర్వించే భారత రాజ్యాంగాన్ని నిర్మించిన స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని, దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని ఉమ్మడి మద్దూరు మండల మాజీ జెడ్పీటీసిలు గిరి కొండల్‌రెడ్డి, నాచగొని పద్మావెంకట్ గౌడ్‌లు జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్, మాజీ సర్పంచ్‌లు దుబ్బుడు దీపికావేణు గోపాల్ రెడ్డి, చొప్పరి వరలక్ష్మి సాగర్ ముదిరాజ్, ఎమార్పిఎస్ సీనియర్ నాయకులు సుందరగిరి బాస్కర్, సుద్దాల రేణుక నర్సింహులు అన్నారు. ధూళ్మిట్ట మండలం కేంద్రంతో పాటుగా, జాలపల్లి, కూటిగల్ , లింగాపూర్‌తో పాటుగా అన్ని గ్రామాల్లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ధూళ్మిట్ట మండలకేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో యువజన, కుల సంఘాల నాయకులతో కలిసి అన్నిపార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్‌లు సుద్దాల రేణుక నర్సింహులు, మాజీ జడ్పీటీసి నాచగొని పద్మావెంకట్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ తుషాలపురం కనుకయ్య, కృష్ణ, నాయిబ్రాహ్మణ కొండూరి రాజ్‌కుమార్, సతీష్ కుమార్, సుందరగిరి బాస్కర్, అంబేద్కర్, మరియు వివిధ కుల, యువజన సంఘాల నాయకులు, ఆత్మీయ సమితీ, డిడిఎఫ్, సంఘాల ప్రతినిధులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** జిల్లా పోలీసు కార్యాలయంలో భీంజీ అంబేద్కర్ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం నాడు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రత్న ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త ,సంఘసంస్కర్త, అంటరానితనం ,నిర్మూలనకు కృషి చేసిన మహనీయుడు స్వతంత్ర భారత దేశపు మొట్టమెదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి రాజ్యాంగ శిల్పి ,అణగారిన వర్గాల అభ్యుతన్నతికి ఆయన చేసిన కృషి ,సమ్మిళిత సమాజాన్ని నిర్మించడంలో ఆయన కృషి అందరికి స్ఫూర్తిదాయకం అని ఆ మహనీయులను స్మరించుస్తూ మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. యువత అంబేద్కర్ జీవితం ,భోదనల నుండి ప్రేరణ పొంది. రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం, స్వేచ్ఛ ,సోదరబావం, యొక్క విలువలను నిలబెట్టడానికి కృషి చేయాలని అన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏ సంజీవరావ్, ఎఆర్ డిఎస్పీ నరేందర్ డిసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఆర్ఐలు రాజశేఖర్ రెడ్డి, డానియల్, ఎస్బీ ఎస్ఐ యాదవరెడ్డి, డీసీఆర్బీ ఎస్ఐ బక్కయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లాలో



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** కెసిఆర్ ప్రారంభించిన అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకానికి కాంగ్రెస్ నిధులు ఇవ్వటం లేదని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. దళిత, గిరిజన,పేదపిల్లలు చదివే బెస్ట్ అవలబుల్ స్కూల్‌కు నిధులు ఇవ్వటం లేదన్నారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టిన ఏకైక రా ష్ట్రం తెలంగాణ మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లాలోని గాడిచర్లపల్లి , చిన్నకోదూరు మండలం ఇబ్రహీంనగర్‌లో అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. అంబేద్కర్‌పై ఎన్నికల్లో అభ్యర్థిని పోటీకి నిలిపి ఆయన్ను అవమానించిన నీచమైన చరిత్ర కాంగ్రెస్‌ది అని విమర్శించారు. అంబేద్కర్‌ను అనేక రకాలుగా అవమానించారన్నారు. కనీసం భారత రత్న అవార్డు కాంగ్రెస్ ఇవ్వలేదన్నారు. భారత రత్నకు అసలైన అర్హుడు అంబేద్కర్ అన్నారు. విపిసింగ్ ప్రధానిగా వచ్చాక అవార్డు ఇచ్చి గౌరవించారన్నారు. కాంగ్రెస్ నేతలు మాటలు మాట్లాడుతూరు తప్పా చేతలుండవన్నారు. ఏడాదిన్నర కాలంలో ఒక్క దళితుడుకి కూడ రూపాయి ఇవ్వలేదన్నారు. ఒక్క దళితున్ని సైతం విదేశాలకు పంపలేదన్నారు. ఒక్క దళిత కుటుంబానికి దళితబంధు పథకం అమలుచేయలేదని, ఎవర్ని ఎంపిక చేయలేదన్నారు. కెసిఆర్ ఇచ్చిన దళితబంధును బంద్ చేశారని, కెసిఆర్ కిట్టును సైతం బంద్ చేశారని విమర్శించారు. బతుకమ్మ చీరలు బంద్ చేశారన్నారు. కెసిఆర్ రైతుల సంక్షేమం కోసం తెచ్చిన రైతుబంధు సక్రమంగా పడటం లేదన్నారు. కల్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇస్తారని చెప్పి మోసం చేశారన్నారు.

**✲ ఉత్తమవిద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు పంపిణీ చేసిన మాజీమంత్రి హరీష్‌రావు**

విద్యలేనిదే విముక్తి లేదని అంబేద్కర్ చెప్పిన నమ్మిన సిద్ధాంతం అని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. అంబేద్కర్ అమెరికా, యూకేలో ఉన్నత విద్య ను అభ్యసించినట్లు తెలిపారు. సోమవారం అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఉత్తమ విద్యార్థులకు ప్రతిభపురస్కారాలు పంపిణీ చేసి మాట్లాడారు. అంబేద్కర్ చదువుకున్న విద్యను చీకట్లో ఉన్న ప్రజలను వెలుగులోకి తెచ్చేందుకు ఉపయోగించినట్లు తెలిపారు. చదువు,భోధించు, సమీకరించు పోరాడండి అనే మంత్రాన్ని అంబేద్కర్ బోధించినట్లు తెలిపారు. అంబేద్కర్ గాని బిక్ష వివిధ రంగాల్లో ఏంతోమందికి గొప్ప అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. అమెరికాలాంటి దేశాల్లో మహిళలకు చాల సంవత్సరాలుగా ఓటు హక్కు ఉండేదికాదని, స్వతంత్ర భారత దేశంలో అన్ని వర్గాలకు ఓటు హక్కు కల్పించినది అంబేద్కర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు అంబేద్కర్ రాజ్యాంగం దారి చూపిందన్నారు. ఆర్టికల్ 3 రాజ్యాంగంలోని చేర్చి తెలంగాణ ఏర్పాటుకు కృషిచేశారన్నారు. అంబేద్కర్ అందరివాడు..తెలంగాణ మరింత దగ్గర వాడన్నారు. బిఆర్ఎస్ సర్కార్ దళితపిల్లల విద్యాభివృద్ధికి 160 కోట్లు ఇచ్చేదని కాంగ్రెస్ ఏడాదిన్నరలో కాంగ్రెస్ పైసా ఇవ్వలేదన్నారు. 240 కోట్లు పెండింగ్‌లో ఉంటే ఏడాదిన్నర కాలంలో ఒక్క రూపాయి ఇవ్వకుండ 25వేల పిల్లల జీవితాలను ప్రశ్నార్థకం చేశారన్నారు. అంబేద్కర్ స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. అనంతరం పేద విద్యార్థుల చదువుల కోసం ఇచ్చిన మాట ప్రకారం షెడ్యూల్ కాస్ట్ ఎడ్యుకేషన్ సొసైటీకి 2లక్షల రూపాయలు మాజీ మంత్రి హరీష్‌రావు అందచేశారు.

## బాబా సాహెబ్ ఆడుగు జాడల్లో నడుద్దాం



**ప్రజాపక్షం/ కొండాపూర్:** మండల కేంద్రం కొండాపూర్‌లో డాక్టర్ బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ 134 వ జయంతిని జరుపుకున్నారు. ఈసందర్భంగా కొండాపూర్ సిఐ వెంకటేశం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్ళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసినటువంటి సేవలను కొనియాడారు. అగ్రవర్ణము, అట్టడుగు వర్ణము, అనేటువంటి తేడా లేకుండా అందరికి రాజ్యాంగ యొక్క ఫలాలు అందించిన మహోత్తత వ్యక్తి రాజ్యాంగబద్ధంగా అందరికి కూడా పరిపాలన వ్యవస్థలో పాలు పంచుకునే అవకాశం కల్పించిన మహనీయుడు బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.

### పటాన్‌చెరులో

**ప్రజాపక్షం/పటాన్‌చెరు:** పటాన్‌చెరులో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను పటాన్‌చెరు పట్టణంలో గల అంబేద్కర్ కాంస్య విగ్రహానికి జీఎంఆర్ పూల మాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి బడుగు బలహీన ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. దేశంలోని బడుగు, బలహీన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన కృషి మరువ లేనిదని ,ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమన్నారు. సమాజంలో అసమానతలు రూపుమాపి అందరికి సమ న్యాయం అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న రాష్ట్రాల ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటయిందని తెలిపారు. నేటి తరం యువత అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ విజయ్ కుమార్, పటాన్‌చెరు సిఐ వినాయక్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమీషనర్ సురేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, వెంకటేష్, నర్రా బిక్షపతి వివిధ దళిత సంఘాల ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

### జగదేవ్‌పూర్‌లో

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** బావి తరాలకు ఆదర్శనీయుడు అంబేద్కర్ అని జగదేవ్‌పూర్ మండల మాదిగ జెఏసి అధ్యక్షులు మాసపాక యాదగిరి అన్నారు. సోమవారం అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ర్యాలీనిర్వహించి స్థానిక ఎస్‌వివిఎస్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చిన్న తనం నుండే ఎన్నో అవమానాలకు గురైన అంబేద్కర్ విదేశాల్లో డాక్టరేట్ పొందిన మొదటి దళితుడిగా ఎదిగారని తెలిపారు. సామాజిక సాధికరిత,కులవివక్ష వ్యతిరేక ఉద్యమానికి ఊపిరిపోసిన అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నేటి యువత ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలోఆయా రాజకీయ పార్టీల నాయకులు మునీర్, సీనియర్ జర్నలిస్టులు మచ్చ నర్సింహా,బాల్‌నర్సయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు శివదాసు, కృష్ణమూర్తి,రామస్వామి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### అక్కన్నపేటలో

**ప్రజాపక్షం/అక్కన్నపేట:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమసమాజ స్థాపనకు ఎంతో కృషి చేశారని ఆయన జీవితం ఆదర్శనీయమని అక్కన్నపేట కాంగ్రెస్,బీజేపీ పార్టీల మండలాధ్యక్షులు జంగపెల్లి అయిలయ్య,రామంచ మహేందర్‌రెడ్డి అన్నారు.అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడంలోనూ ఆయన పాత్ర శ్లాఘనీయమని కొనియాడారు.ప్రాథమిక హక్కులు ,సమానత్వం కోసం ఆయన ఎనలేని కృషి చేశారని చెప్పారు.సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల వ్యాప్తంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సంధర్భంగా అధికార,విపక్ష,ప్రజా,కుల,విద్యార్థి సంఘాలు ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.మహనీయుడి జయంతి సందర్భంగా మండల కేంద్రంతో పాటుగా కట్కూర్,జనగామ,చౌటపల్లి తదితర గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

### రేగోడులో

**ప్రజాపక్షం/రేగోడ్:** మండల కేంద్రంలోని ఆయా గ్రామలో అంబేద్కర్ జయంతి వేడుకలు సందర్భంగా అర్ ఇటిక్యాలలో వట్టిపల్లి ఏఎంసి మార్కెట్ డైరెక్టర్ లక్ష్మ ణ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు పాల్గొన్నారు.

# వడగళ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: ఈనెల 13వ తేదీన కురిసిన వడగళ్ల వానతో మండలంలోని సిద్దెంకి, ఎల్లంల, పెంబర్తి, పసరమడ్ల గ్రామాలలో రైతులు తీవ్రంగా నష్టపోయారని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సొంబరాజు యాదగిరి కోరారు. సోమవారం సీపీఎం బృందం సిద్దెంకి, ఎల్లంల, పెంబర్తి, పసరమడ్ల గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ వెంటనే స్పందించి పరిశీలన బృందాలను పంపించి రిపోర్ట్ తెప్పించుకుని సత్వర న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఉపేందర్, రైతులు లక్ష్మి నరసింహారెడ్డి, అంజయ్య, సుధాకర్, నరసయ్య, సుధాకర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, కర్ణాకర్, మల్లేష్ సత్తయ్య, యాదగిరి, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద గుడిసెలో సన్నబియ్యం భోజనం

ప్రజాపక్షం/బచ్చన్నపేట: చిన్న నాటి నుండి నిరుపేద కుటుంబంలో పుట్టి కడుపునిండా తిన లేని మాకు సన్న బియ్యంతో మా కుటుంబానికి సన్న బియ్యంతో మంచి ఆహారాన్ని అందించిన సీఎం రేవంత్‌రెడ్డికి మండలంలోని కేశవాపూర్ గ్రామానికి చెందిన భార్యభర్తలు ఆరిఫా ఖాసిం కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం తమ ఇంటికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు సన్నబియ్యంతో భోజనం పెట్టడం ఎంతో సంతోషకరమని వారు అన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ శ్వేత వెంకన్న, మండల ఇంచార్జి ఆగంరెడ్డి, నాయకులు కావ్యశ్రీ బాపురెడ్డి, జంగిటి విద్యానాథ్, పరుశరాములు, రమేష్, సంతోష్‌రెడ్డి, నరసింహయాదవ్, గణేష్, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండల కేంద్రంలో నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్‌లో జరిగే భారీ బహిరంగ సభ పార్టీ ఆవిర్భావ దినోత్సవ రజతోత్సవ సందర్భంగా వాల్‌పోస్టర్‌ను జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, కనకయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాధ, నాయకులు రాజు, అజాం, పర్వతం, మధు, నర్సిరెడ్డి, సిద్దిరాములు, నరేందర్, సిద్దిరాంరెడ్డి, అజీమ్, సిద్దారెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతిని విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షులు కంత్రి సత్తయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్, ఎంఆర్‌పీఎస్ జిల్లా కార్యదర్శి రాజు, నాయకులు అఖిల్, మహేందర్, స్వరాజ్, రాందాస్, కర్ణాకర్, పంచాయితీ సెక్రటరి నరసింహాచారి, తదితరులు పాల్గొన్నారు.

# అరకొర వసతులతో అంబేద్కర్ జయంతి నిర్వహించడం సరికాదు



ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని సాదాసీదా వసతులతో చాలీచాలని సీటింగ్ కెపాసిటీతో కలెక్టర్ కాన్ఫరెన్స్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. అధికారుల నిర్లక్ష్యానికి అలాగే అంబేద్కర్ పట్ల మహనీయుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్నటువంటి నిర్లక్ష్య వైఖరి స్పష్టం చేస్తుందని రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్, రాష్ట్ర ఎంఆర్‌పిఎస్ అధికార ప్రతినిధి బుర్రి సతీష్‌లు అన్నారు. గత కొద్ది రోజుల ములుగు జిల్లా కలెక్టర్ ప్రస్తుతం ఉన్న కలెక్టర్ కాన్ఫరెన్స్ కార్యాలయం అంబేద్కర్ జయంతి వేడుకలకు సరిపోదని దయ చేసి ములుగు జిల్లా కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్‌ని మాట్లాడి అందులో ఏర్పాటు చేసిన ట్లయితే చాలా మంది మహనీయుల మార్గంలో నడిచేటటువంటి కుల సంఘాలు ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కళాకారులు, ఉద్యమకారులు పాల్గొంటారని దయచేసి ఆ విధంగా ఏర్పాటు చేయాలని అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. అవేవి పట్టించుకోకుండా నేడు ఉత్సవ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా ఉన్నటువంటి కలెక్టర్ కనీసం అంబేద్కర్‌కు నివాళులు అర్పించకుండా పూలదండ వేయకుండా హైదరాబాద్‌కు వెళ్ళిపోయారని తెలిపారు. అలాగే గత ప్రభుత్వంలో ఎంపికైనా దళితబంధు బాధితులకు మొదటి విడత క్రింద జిల్లా కలెక్టర్ అకౌంట్‌లో ఉన్న మూడు లక్షల రూపాయలను తక్షణమే మంజూరు చేసి అదే విధంగా అంబేద్కర్ అభయాసం పథకం ప్రారంభించాలని వారు కోరారు. లేని పక్షంలో ఖచ్చితంగా అన్ని దళితసంఘాల నాయకులతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు.

# పోలీస్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: భారత రాజ్యాంగ నిర్మాత, దార్శనికుడు, అణగారిన వర్గాల హక్కులకు మార్గదర్శకుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్‌పి డాక్టర్ శబరీష్, పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ చిన్నతనం నుండే కుల వ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా ఎదిగారని, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని, విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజాస్వామ్య భారత రాజ్యాంగం తన ఆధ్వర్యంలో రచించి దిశానిర్దేశం చేశారని, స్వాతంత్ర్యం భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు ఆదర్శంగా నిలిచిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్‌పి రవీందర్, ఆర్‌ఐలు స్వామి, వెంకటనారాయణ, తిరుపతి, ఆర్‌ఎస్‌ఐ సంపత్‌రావు, కనకయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



ప్రజాపక్షం/దేవరుప్పుల: దేవరుప్పుల మండలంలో ఉద్రిక్తత నెలకొంది. ఉద్రిక్తత మధ్య మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేశారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణకు వందలాది మంది పోలీసులు పహారా నిర్వహించడం జరిగింది. దీంతో ఇంతమంది పోలీసులు ఎందుకంటూ కులసంఘాలు మండిపడడం జరిగింది. దయాకర్‌రావు విగ్రహావిష్కరణ చేయొద్దంటూ పోలీసులు అడ్డుకోవడం జరిగింది. ఈ ఉద్రిక్త తోపులాటల మధ్య మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయడం జరిగింది.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి

ప్రజాపక్షం/జఫర్‌గడ్: అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ మండల కో ఆర్డినేటర్ బిల్లి వెంకన్న అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశానుసారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య సమక్షంలో డప్పు చప్పుళ్లతో ఘనంగా ర్యాలీ నిర్వహించిన అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్‌రావు, అన్నం బ్రహ్మారెడ్డి, భిక్షపతి, రాజు, మాజీ జెడ్పీటీసీలు బేబి శ్రీనివాస్, రాజేష్, నాయకులు సుదర్శన్, వెంకటస్వామి, బాబు, సురేష్, రాజు, పాల్గొన్నారు.

## దేవరుప్పులలో

ప్రజాపక్షం/దేవరుప్పుల: సమ సమాజ స్వాప్నికుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జి ఝాన్సిరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని కామారెడ్డిగూడెం ప్రధాన రహదారి చౌరస్తా ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల అండాలు, నాయకులు సజ్జన్, నాగరాజు, గణేష్, వెంకన్న, ఉమేష్, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సిబ్బంది ఫీల్డులో జాగ్రత్తలు పాటించాలి

ప్రజాపక్షం/జఫర్‌గడ్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వేడుకలను ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పట్టణ 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ఎస్సీ,ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు గబ్బెట సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఘనపూర్ ఎన్పీడీసీఎల్ డీఈ వై రాంబాబు మాట్లాడుతూ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని పనిచేయాలన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ప్రజాపక్షం/బచ్చన్నపేట: రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ అన్నారు. సోమవారం మండలంలోని పడమటి కేశవాపూర్ గ్రామంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ కార్యక్రమానికి నల్లనాగుల శ్వేత వెంకన్న, విద్యానాథ్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సంతోష్‌రెడ్డి, పిన్నింటి కావ్యశ్రీ బాపురెడ్డి, నాయకులు రాకేష్ కృష్ణన్, ఎల్లయ్య, రమేష్, హరీష్, పరుశరాములు, నరసింహయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం

ప్రజాపక్షం/పాలకుర్తి: మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా, మత్తు బారినపడి జీవితాలను నాశనం చేసుకుంటున్న యువతకు సందేశంతో కనువిప్పు కలిగిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కొరకు తనవంతు కృషి చేస్తున్నానని సూర్యపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని వారాంతపు సంతలో మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించారు. డ్రగ్స్ వద్దు, ప్రాణమే ముద్దు, నోడ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలతో చేతిలో మైక్ పట్టుకుని విచిత్ర వేషధారణతో వినూత్నంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజాపక్షం/పాలకుర్తి: దాదాసాహెబ్ ఫాల్కె అవార్డు గ్రహీత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా చెన్నూరు, గూడూరు, విష్ణుపురం, లక్ష్మి నారాయణపురం గ్రామాలలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ మంజుల భాస్కర్, పారి నాయకులు యాకయ్య, శ్రీనివాస్, రాఘవరావు, మహేందర్‌రెడ్డి, భాస్కర్, వెంకన్న, రమేష్, యాకాంతరావు, మణెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో...**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పి నవీన్, సొసైటీ చైర్మన్ అశోక్ రెడ్డి, నాయకులు పి శ్రీనివాసరావు, మాటూరి యాకయ్య, జరుపుల బాలునాయక్, రాంబాబు, కలింగరావు, ఎల్లయ్య, వేణు, సురేష్, మహేందర్, నాగరాజు, గణేష్, శ్రీనివాస్, రమేష్, నారాయణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**బీజేపి ఆధ్వర్యంలో...**

బీజేపి ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల అధ్యక్షుడు రవికుమార్, నాయకులు కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్, నిరంజన్, దేవరాజ్, సోమశేఖర్, పబ్బ సంతోష్, రామారావు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

**సీపీఎం ఆధ్వర్యంలో...**

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను సీపీఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకుడు చిట్యాల సోమన్న, మాసంపల్లి నాగయ్య, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## జఫర్‌గడ్‌లో

ప్రజాపక్షం/జఫర్‌గడ్: బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శి జువారి రమేష్, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ యాకూబ్‌పాషా , పెండ్యాల సమ్మయ్య, నాయకులు బుచ్చయ్య, జాఫర్, సాయిలు, యాకయ్య, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.